జీడీకే 2,2ఏ ఇంక్లైన్‌ను సందర్శించిన జీఎం

గోదావరిఖని, ఆగస్టు 23: సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే 2,2ఏ ఇంక్లైన్ గనిని శుక్రవారం ఆర్జీ-1 జీఎం డీ లలిత్ కుమార్ సందర్శించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబంధించిన విషయాలు తెలుసుకోని గని మ్యాప్‌ను పరిశీలించిన జీఎం గనిలో జరుగుతున్న పనుల గురించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికలపై పలు సూచనలు ఇచ్చారు. పని ప్రదేశాల్లో తప్పనిసరిగా రక్షణతో కూడిన విధులు నిర్వహించాలన్నారు. ఇక్కడ ఏజెంట్ చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, మేనేజర్స్ తిరుపతి, ఎస్‌కే అల్లావుద్దీన్, గుర్తింపు సంఘం నాయకులు మడ్డి ఎల్లయ్య, అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ రంగు శ్రీను, మేనేజర్ మాధవ రెడ్డి, పిట్ సెక్రటరీ రామస్వామి, సంక్షేమాధికారి గణేశ్ ఉన్నారు.

రామగిరి ఖిల్లాలో పర్యటించిన అటవీ శాఖ సీవో

రామగిరి ఖిల్లాపై కట్టడాలను పరిశీలిస్తున్న అటవీ శాఖ సీఓ

రామగిరి, ఆగస్టు 23: రామగిరి ఖిల్లాలో శుక్రవారం కాళేశ్వరం జోన్ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ బీ ప్రభాకర్ పర్యటించారు. బేగంపేట - రత్నాపూర్ శివారులో ఖిల్లాపై ఉన్న కట్టడాలను, వనరులను ఆయన పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్యతో కలిసి ఖిల్లా అంతా కలియతిరుగుతూ ఇక్కడ విశేషాలను, ఖిల్లా చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మంథని రేంజ్ అధికారి నాగయ్య, సెక్షన్ ఆఫీసర్ అమిరుద్దీన్, బీట్ ఆఫీసర్లు రంజిత, మాధురి, శ్రీకాంత్, వర ప్రసాద్, తిరుపతి, ప్రదీప్ తదితరులున్నారు.

ఖని ప్రభుత్వ జనరల్ దవాఖాన అభివృద్ధి కమిటీ ఎంపిక

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 23: గోదావరిఖనిలో ప్రభుత్వ జనరల్ దవాఖాన అభివృద్ధి సొసైటీ కమిటీని ఎన్నుకున్నట్లు దవాఖాన మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్ పేర్కొన్నారు. కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష, వైఎస్ చైర్మన్‌గా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, మెంబర్ కన్వీనర్‌గా దవాఖాన మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్, సభ్యులుగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్, చింతకుంట విజయ రమణ రావు, రామగుండం నగరపాలక మేయర్ డాక్టర్ బింగి అనిల్‌కుమార్, ఎన్నిక జరిగింది. సీనియర్ డాక్టర్ ప్రొఫెసర్ అశోక్, డిప్యూటీ సీఎస్ ఆర్‌ఎంఓ డాక్టర్ రేణుక, సీనియర్ ప్రొఫెసర్లు అరుణ, వేణుమాధవ్, నరేందర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, టీఎస్ఎంఎస్‌డీసీ ఇంజినీర్ రవికుమార్, జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అనిల్‌కుమార్ దామోర, జిల్లా లయన్స్‌క్లబ్ నుంచి రాజేందర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లత మోహన్, పెద్దపల్లి డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రమోద్‌కుమార్, జిల్లా దవాఖానల సర్వీస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే శ్రీధర్ ఉన్నారు. దవాఖాన అభివృద్ధి కోసం ప్రథమంగా 23మంది సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు శనివారం సమావేశం కానున్నట్లు సూపరిటెండెంట్ పేర్కొన్నారు.

ఎస్‌జీఎఫ్‌ఐ పోటీలు ప్రారంభం

ఓదెల, ఆగస్టు 23: పొత్కపల్లి జడ్పీ హైస్కూల్‌లో మండల స్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. 68వ స్కూల్ గేమ్స్‌లో భాగంగా మండలంలోని పాఠశాలల స్థాయిలో పలు క్రీడలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జోనల్ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వణికిస్తున్న విష జ్వరాలు

- మంచంపడుతున్న పల్లెలు
- కిటకిలాడుతున్న దవాఖానలు
- ధర్మారంలో డెంగ్యూ బారిన ఇద్దరు పిల్లలు
- దొంగతుర్తిలో తమ్ముడు మృతి..
- కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న అన్న
- వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తులు

ధర్మారం, ఆగస్టు 23 : ఈ వానకాలం మొదలైన ప్పటి నుంచి ధర్మారం మండలం విషజ్వరాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నది. గత కొన్నేండ్లలో ఎప్పుడూ లేనివిధంగా వందలాది మంది జ్వరాల బారినపడ్డారు. ప్రాణాలు దక్కించుకోవడానికి పెద్ద పెద్ద పట్టణాల్లోని దవాఖానలకు పరుగెడుతున్నారు. లక్షలకు లక్షలు వెచ్చిస్తూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని కుటుంబాలు చికిత్స కోసం అప్పులు చేస్తున్నారు.

హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న రాం చరణ్

ఇద్దరి మృత్యువాత..

విష జ్వరాలతో ఇప్పటికే ఇద్దరు మృత్యువాతపడ్డారు. నెల రోజుల క్రితం పత్తిపాకకు చెందిన బీఆర్ఏ రాజ్‌మహ్మద్ మృతి చెందాడు. దొంగతుర్తికి చెందిన కూనారపు రాజు (32) పది రోజుల కిందట తీవ్ర జ్వరంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరాడు. మూడు రోజుల తర్వాత మెరుగైన చికిత్స కోసం ఈ నెల 16న హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. ఈ నెల 19న పరిస్థితి విషమించి మరణించాడు. లక్షలు ధారపోసిన ప్రాణాలు దక్కకపోవడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాజు అన్న కూనారపు రమేశ్‌కు కూడా జ్వరం సోకడంతో తమ్ముడు మరణించిన రోజే కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరాడు. అలాగే ధర్మారం రామాలయ వీధిలో గోపులాపురం రాజేందర్ కొడుకు రాం చరణ్ (11), కూతురు దీక్షిత (14) జ్వరంబారిన పడ్డారు. రాం చరణ్‌ను ఈనెల 17న, కుమార్తె దీక్షితను 18న హైదరాబాద్‌లోని రెయిన్‌బో ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. వీరికి డెంగ్యూగా నిర్ధారించారని తండ్రి రాజేందర్ తెలిపారు. ఇప్పటికే రూ. 1.80లక్షలు ఖర్చుచేసినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

సర్కారు నిర్లక్ష్యం..పారిశుధ్యలోపం..

పల్లెల్లో పారిశుధ్యలోపం కారణంగానే విషజ్వరాలు విజృంభిస్తున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు పల్లె ప్రగతి కింద ఏటా స్పెషల్ డ్రైవ్ చేపట్టేది. ప్రతినెలా రంఛన్‌గా పంచాయతీలకు నిధులేచ్చేది. ఈ నిధులతో వానకాలంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టేది. డ్రైనేజీల్లో సిల్ట్ తొలగింపు, నిత్యం ఫాగింగ్ చేసేది. దీంతో సీజనల్ వ్యాధులు అదుపులో ఉండేవి. కానీ ప్రస్తుత సర్కారు పల్లెలను పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు నిధుల విడుదలను నిలిపివేశాయి. పన్నుల ద్వారా వస్తున్న ఆదాయం సిబ్బంది వేతనాలకే సరిపోతున్నదని అధికారులు చెబుతున్నారు. అలాగే ప్రత్యేకాధికారుల పాలనరావడం, ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పర్యవేక్షణ కరువవడంతో ఊర్లల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయంటున్నారు. ఇప్పటికైనా సర్కారు మేలుకొని ఊరూరా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామ పంచాయతీలకు నిధులివ్వాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

తీసుకున్న రుణం కంటే రెట్టింపు నమోదు

- లబోదిబోమంటున్న రైతులు

ఓదెల, ఆగస్టు 23: పొత్కపల్లి సింగిల్ విండో ద్వారా రైతులు తీసుకున్న రుణం కంటే రెట్టింపుగా నమోదైనట్లు పలువురు రైతులు ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వ రుణ మాఫీ చేస్తున్న సందర్భంలో పలువురు రైతులు తమకు రుణ మాఫీ జరగకపోవడం పై శుక్రవారం సింగిల్ విండో కార్యాలయంలో ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము తీసుకున్న రుణం కంటే రెట్టింపు నమోదు జరిగినట్లు ఆన్‌లైన్‌లో ఉండడం మూలంగా రుణ మాఫీ పొందలేదని గుర్తించారు. దాదాపు 49మంది రైతులకు ఇలా తప్పుగా నమోదైనట్ల గుర్తించినట్లు ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. తప్పుడు నమోదును సరి చేసి సంబంధిత రైతులకు రుణ మాఫీ వర్తింపజేసేలా కృషి చేస్తానని చైర్మన్ తెలిపారు.

చోరీకి యత్నించిన ఇద్దరు యువకులు

- బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

ధర్మారం,ఆగస్టు23: ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో ఓ వ్యక్తి ఇంటిలో శుక్రవారం సాయంత్రం దొంగతనానికి ప్రయత్నించిన ఇద్దరు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్ఐ శీలం లక్ష్మణ్,గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన వేముర్ల అంజయ్య ఇంటి తాళాలు పగులకొట్టి ఇద్దరు యువకులు దొంగతనానికి ప్రయత్నించగా స్థానికులు వారిని గమనించి వెంబడించారు. దీంతో ఆ ఇద్దరిలో ఓ వ్యక్తి పరారు కాగా మరో వ్యక్తిని పట్టుకుని ఎక్కడి వారని ఆరా తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇందులో ఓ యువకుడిది జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దాసరి రాజు కాఆ,మరో వ్యక్తి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గోస్కుల రాజు అని గుర్తించారు. బాధితుడు అంజయ్య పోలీస్ స్టేషన్‌లో రాత్రి ఫిర్యాదు చేయగా దొంగతనానికి ప్రయత్నించిన వారిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

ఎన్టీపీసీ హెచ్‌ఆర్ డైరెక్టర్‌గా బాధ్యత స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న అనిల్ కుమార్ జడ్లీ

జ్యోతినగర్, ఆగస్టు 23: ఎన్టీపీసీ హెచ్‌ఆర్ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన అనిల్ కుమార్ జడ్లీ శుక్రవారం ఢిల్లీలోని ఎన్టీపీసీ కార్పొరేట్ సెంటర్‌లో బాధ్యతలు చేపట్టారు. 1993లో ఎన్టీపీసీలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా అడుగుపెట్టిన అనిల్‌కుమార్ జడ్లీ అంచెలంచెలుగా డైరెక్టర్ స్థాయికి ఎదిగాడు. ఎన్టీపీసీ హెచ్‌ఆర్‌కు చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేసిన ఆయన హెచ్‌ఆర్ డైరెక్టర్‌గా పదోన్నతితో బాధ్యతలు స్వీకరించారు. గతంలో రామగుండం ఎన్టీపీసీలో ఇంజినీర్‌గా, ఏజీఎంగా అనిల్‌కుమార్ జడ్లీ పనిచేశారు.

పార్టీ బలోపేతాకి కార్యకర్తలు కృషి చేయాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 23: పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని, నియోజకవర్గంలో 50, వేలు సభ్యత్వాలు చేసేదుకు పాటుపడాలని పెద్దపల్లి అసెంబ్లీ ప్రముఖ్ పొల్సాని సంపత్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్‌రావు మాట్లాడారు. సెప్టెంబర్ 1న, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతీయ స్థాయిలో సభ్యత్వ నమోదు ప్రారంభంమవుతుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతి కార్యకర్త కష్టపడి 50 వేలకు సభ్యత్వం పెంచాలని కోరారు. ఇక్కడ నాయకులు తంగేడు రాజేశ్వర్‌రావు, శిరాలపు పర్వతాలు, ఈర్ల శంకర్, కందుల రాజేందర్, గుడ్ల సతీశ్, ఆవుల శ్రీనివాస్, జాపతి రాజేశ్, ఉమేశ్, సతీశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

భామ్లనాయక్‌తండాలో దొంగతనం

పాలకుర్తి, ఆగస్టు23: పాలకుర్తి మండలం భామ్లనాయక్‌తండాలో శుక్రవారం మధ్యాహ్నం దొంగతనం జరిగింది. తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి ఇంట్లో అందరు వ్యవసాయం పనులకు వెళ్లారు. దుండగులు ఇంటి తాళం, బీరువా తాళం పగులగొట్టి, 20 తులాల వెండి, తులం బంగారం అపహరించుకు వెళ్లారని బాధితురాలి పేర్కొంది. బసంత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాదితురాలు ఇస్లావత్ బుజ్జి తెలిపారు. కాగా ఇటీవల భామ్లానాయక్‌తండాలో ఎన్టీపీసీ యాజమాన్యం ఏర్పాటుచేసిన 30 సోలార్ స్ట్రీట్‌లైట్ల బ్యాటరీలు సైతం దొంగలు ఎత్తుకెళ్లారు.

'ఖని'లో శాంతి ర్యాలీ

కోలసిటీ, ఆగస్టు 23:గోదావరిఖనిలో శుక్రవారం రాత్రి క్రిస్టియన్లు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇంటర్-డినామినేషనల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కోలకతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య సంఘటనను నిరసిస్తూ ఆమె మృతి పట్ల నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్, కోశాధికారి సాల్మన్ రాజ్, ఉపాధ్యక్షులు రవిపాల్, సంయుక్త కార్యదర్శి ప్రహర్షి థామస్, ప్రభాకర్, సదానందం, ప్రకాష్, జోసఫ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 23: మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా అందించనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ జాతీయ అవార్డుల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికిగాను ప్రభుత్వం అందించే రాష్ట్రీయబాల పురస్కార్ అవార్డుల కోసం ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో తమ ధరఖాస్తులను సమర్పించాలన్నారు. ఆసక్తికల్గిన వారంతా ఈనెల 31 లోగా http://awards.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు. వివరాలకు సెల్ 90324 27241నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

ఉపాధి నైపుణ్య శిక్షణకు..

పెద్దపల్లి, ఆగస్టు23: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల స్వీకరణకు గడువు నేటితో ముగియనున్నదని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in లో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన 18 నుంచి 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

వీడ్కోలు సమావేశం

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 23: పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం సుల్తానాబాద్ క్లస్టర్ పరిధిలో విధులను నిర్వహిస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె. అశోక్ కుమార్ బదిలీపై హుజురాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డైరెక్టర్లు సురేశ్ రెడ్డి, ఓదెలు, సుగుణాకర్, సీఈవో సంతోష్ చేశారు.

రేపు బోనాల జాతర

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 23: రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలోని నల్ల పోచమ్మతల్లి సహిత బంగారు పోచమ్మతల్లి బోనాల జాతర ఆదివారం ఉంటుదని 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ తెలిపారు. ఉదయం 8నుంచి 11గంటల వరకు పూజ కార్యక్రమాలు, అమ్మవారి దర్శనం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాని కోరారు.

వికటించిన టీకా

సౌదీలో జగిత్యాల జిల్లా వాసి యువకుడి నరకయాతన

జగిత్యాల టౌన్, ఆగస్టు 23: హైదరాబాద్‌లోని ఒక గల్ఫ్ మెడికల్ సెంటర్‌లో టీకా వేయించుకొని సౌదీకి వెళ్లిన ఓ యువకుడు టీకా వికటించి అస్వస్థతకు గురై నరకయాతన అనుభవిస్తున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామానికి చెందిన పోతుగంటి చంద్రశేఖర్ జూన్ 24న హైదరాబాద్‌లోని గల్ఫ్ మెడికల్ సెంటర్‌లో వైద్య పరీక్షలతోపాటు టీకా వేయించుకున్నాడు. ఢిల్లీలోని హెచ్‌ఆర్ ఇంటర్నేషనల్ అనే రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా జాబ్ వీసాపై జూలై 11న సౌదీ అరేబియాలోని ఆల్-బాద్ తాబూక్‌కు వెళ్లాడు. అక్కడ ఫ్యామ్కో కంపెనీ నియోమ్ ప్రాజెక్ట్‌లో క్లీనింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. కొన్నిరోజుల తర్వాత టీకా తీసుకున్న కుడి భుజానికి ఇన్ఫెక్షన్ అయింది. మెరుగైన చికిత్స కోసం స్వదేశానికి పంపించాలని మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని చంద్రశేఖర్ తల్లి ఆవేదన వ్యక్త చేసింది. తిరిగి స్వదేశానికి అత్యవసరంగా రప్పించడానికి చర్యలు తీసుకోవాలని అతని తల్లి లక్ష్మి గురువారం హైదరాబాద్‌లోని విదేశాంగ శాఖ పీవోఈ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించింది.

రాజన్న ఆలయంలో కొనసాగిన ఏసీబీ తనిఖీలు

వేములవాడ, ఆగస్టు 23: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న సన్నిధిలో ఏసీబీ అధికారుల తనిఖీలు రెండో రోజైన శుక్రవారం కూడా కొనసాగాయి. గురువారం 20 మంది ఏసీబీ అధికారుల బృందం 12 గంటల పాటు తనిఖీ చేయడంతోపాటు రికార్డు చేయగా, రెండోరోజు పది మంది అధికారులు స్వామివారికి సంబంధించిన లీజులు, పలు విభాగాల టెండర్లు, నిత్యాన్నదాన సత్రానికి సంబంధించిన పలు రికార్డులను 4 గంటలపాటు పరిశీలించారు. లడ్డూ ప్రసాదాల తయారీ, విక్రయాలు, గోదాం నిల్వలు, లీజుల టెండర్లు, వసతి గదుల సముదాయాలు, నిత్యాన్నదానం తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసినట్టు తెలిసింది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)
దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.
క్ర.సం.01 NIT No: C/E.29/TRD/SC/23/2024-25, పని పేరు: టెండరు నం. C/E.29/TRD/ SC/ 23/ 2024-25, తేది: 20-08-2024. SC డివిజన్: PDPL-NZB: పెద్దపల్లి జంక్షన్-లింగంపేట జగిత్యాల సెక్షన్‌పై యాంటి మంకీ క్లైంబింగ్ డివైస్ ఏర్పాటుచేయుట. అంచనా వ్యయం: రూ. 26,13,712/-, పూర్తి చేయు కాలం: 90 రోజులు, ముగింపు తేది: 16-09-2024న, 15.00 గం.
1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http:// ireps.gov.in కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర & బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీ చెయ్యబడును) కొరకు గమనించగలరు.
సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్
A1081
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

కరెంట్ షాక్‌తో యువ రైతు మృతి

రాజంపేట్, ఆగస్టు 23: పొలంలో విద్యుత్తు షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలం అన్నారం తండాలో శుక్రవారం చోటుచేసుకున్నది. తండాకు చెందిన రైతు బానోత్ తిరుపతి(33) తనకున్న రెండెకరాలతోపాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన తిరుపతికి.. పక్కనున్న పొలానికి కరెంట్ సరఫరా కోసం తీసుకున్న వైర్లు ప్రమాదవశాత్తు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

వేతనాల కోసం అంగన్‌వాడీల ధర్నా

కామారెడ్డి, ఆగస్టు 23: వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మినీ అంగన్‌వాడీ నిర్వాహకులు శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని కోరారు.

విష జ్వరంతో చిన్నారి మృతి

గీసుగొండ, ఆగస్టు 23: విష జ్వరంతో చిన్నారి మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని విశ్వనాథపురంలో శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూల మహేందర్-శ్రీలత దంపతుల కుమార్తె నిత్యశ్రీ (9) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది. 20న నిత్యశ్రీకి జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక వైద్యుడిని సంప్రదించి సిరప్ వాడటంతో తగ్గింది. గురువారం చిన్నారికి వాంతులు, విరేచనాలు కావడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తుండగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి చనిపోయినట్టు తల్లిదండ్రులు తెలిపారు.

వనపర్తి జిల్లాలో దాహం.. దాహం

- నిలిచిన మిషన్ భగీరథ సరఫరా
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

వనపర్తి, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ) : వనపర్తి జిల్లాలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారు. భగీరథ పైపులైన్‌కు అదనంగా పెద్దమందడి మండలం బుగ్గపల్లితండా వద్ద ప్రత్యేక ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ పథకంలోనే దాదాపు 57 కిలోమీటర్ల ప్రత్యేక లైన్‌కు ఆరుచోట్ల వాల్వ్‌లు ఏర్పాటు చేయలేదు. వేసవిలో చేయాలనుకున్నా నీటిఎద్దడి ఏర్పడుతుందన్న కారణంతో అప్పట్లో అధికారులు విరమించుకున్నారు. ప్రస్తుతం ఈ పనులు చేపట్టడంతో జిల్లాలోని సగభాగానికిపైగా పట్టణాలు, గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీనికితోడు రాజపేట సమీపంలో భగీరథ పైపులైన్ పగలడంతో నీటి సమస్య మరింత తీవ్రమైంది. కొన్ని ప్రాంతాల్లో అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా ప్రజలకు సరిపోవడం లేదు. స్థానికంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ బోరుమోటర్లను ఆశ్రయిస్తున్నారు. భగీరథ పథకంలో పలు పోస్టులు ఖాళీలు ఉండటంతో పర్యవేక్షణ కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి మాట్లాడుతూ పైపులైన్లను అనుసరించి కొన్ని వాల్వ్‌లు ఏర్పాటు చేయడం కోసం నీటి సరఫరాను నిలిపివేసినట్టు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి చేయాలనుకున్నా వర్షాల కారణంగా ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు.

జగత్‌పల్లి సమీపంలో ఎయిర్‌వాల్వ్ గుంతలోంచి నీటిని తొలగిస్తున్న దృశ్యం

'తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవు'

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవని, స్వార్జిత ఆస్తిని తనకు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇచ్చే అధికారం తల్లికి ఉంటుందని హైకోర్టు కీలక తీర్పు చెప్పింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సుశీల్ అగర్వాల్ అనే మహిళకు భర్త నుంచి సంక్రమించిన ఇంటిని ముగ్గురు కుమారులకు సమానంగా పంచకుండా పెద్దకుమారుడి పేరుతో గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ చేయడాన్ని సివిల్ కోర్టు సమర్థించింది. దీన్ని సవాల్ చేస్తూ భజరంగ్‌లాల్ అగర్వాల్ అనే వ్యక్తి హైకోర్టులో దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని ధర్మాసనం కొట్టివేసింది. ఆ ఆస్తిని ఉమ్మడి కుటుంబ ఆస్తిగా ప్రకటించాలన్న వాదన చట్ట వ్యతిరేకమని తేల్చింది. ఆ ఆస్తి యజమానిగా తల్లికే పూర్తి హక్కులు ఉంటాయని తీర్